రంజాన్ వేళలు

గురువారం — ఇఫ్తార్ : సా.6.31

శుక్రవారం — సహర్ : ఉ.5.03

నిన్ను సంపన్నుణ్ణి చేసింది ఆయనే. నీకు ఆస్తి పాస్తులు సమకూర్చింది ఆయనే (దైవమే). నీకు దేవుడిచ్చిన ఈ సంపాదనను నీవు ఆర్జిస్తూనే ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం నీ యొక్క ధర్మం





ధాన్యం కొనుగోళ్లకు.. కసరత్తు!

- జిల్లాలో 2.80 లక్షల ఎకరాల్లో వరి సాగు
- 6.10 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు వస్తాయంటున్న వ్యవసాయశాఖ
- కొనుగోలు కేంద్రాలకు 5.63 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చే అవకాశం
- 424 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం
- యాసంగికి అవసరం కానున్న 1.45 కోట్ల గన్నీ బ్యాగులు

కామారెడ్డి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఈ యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లా యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. ధాన్యం కొనుగోళ్లపై సిద్ధంగా ఉండాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ఆయా జిల్లాలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాలో కొనుగోళ్లపై జిల్లా ఉన్నతాధికారులు ప్రణాళికలు ఖరారు చేశారు. ఈ సీజన్‌లో ఎంతమేర వరి సాగయింది. ఏ స్థాయిలో దిగుబడులు వస్తాయి. కేంద్రాలకు ఎంత మేర ధాన్యం వస్తోంది అనే దానిపై వివరాలు సేకరించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఉన్నతాధికారులు సైతం ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో సుమారు 2.80 లక్షల ఎకరాలకు పైగా వరి సాగైందని 6.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా వేసి అధికారులకు నివేదించారు. కొనుగోలు కేంద్రాలకు 5.63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉంటుందని ఈ ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు.

జిల్లాలో 2.80 లక్షల ఎకరాల్లో వరి సాగు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో ఈ యాసంగి సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం పెరిగింది. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 2,80,169 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు అవుతుందని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. మాచారెడ్డి, రామారెడ్డి, లింగంపేట్, గాంధారి, తాడ్వాయి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్, బిచ్కుంద, కామారెడ్డి మండలాల్లో ప్రతిఏటా వరి పంటను విస్తారంగా సాగు చేస్తుంటారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 2,80,169 ఎకరాల్లో వరి సాగైంది.

6 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు

ప్రస్తుతం జిల్లాలో సాగైన 2.80 లక్షల ఎకరాల వరి సాగుకు సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కామారెడ్డి డివిజన్ పరిధిలో 48,207 మంది రైతులు 72,800 ఎకరాల్లో వరి సాగు చేయగా 1,82,001 మెట్రిక్ టన్నులు వస్తాయని, ఎల్లారెడ్డి డివిజన్‌లో 57,387 మంది రైతులు 77,765 ఎకరాల్లో వరి సాగు చేయగా 1,94,413 మెట్రిక్ టన్నులు, బాన్సువాడ డివిజన్‌లో 23,187 మంది రైతులు 35,864 ఎకరాలలో సాగు చేయగా 8,96,661 మెట్రిక్ టన్నులు, బిచ్కుంద డివిజన్‌లో 31,925 మంది రైతులు 46,191 ఎకరాల్లో వరి సాగు చేయగా 1,15,478 మెట్రిక్ టన్నుల్లో దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. మరో 20 రోజుల్లో అయితే వరి కోతలు సైతం ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లకు జిల్లా అధికారులు సైతం సిద్ధమవుతున్నారు.

5.63 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్ల లక్ష్యం

ఈ యాసంగిలో ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం 5.63 లక్షల మెట్రిక్ టన్నులు ఉంది. ఈ సీజన్‌లో 6 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా దిగుబడులు వస్తాయని, ఇందులో దొడ్డు రకం 4.88 లక్షల మెట్రిక్ టన్నులు, సన్న రకం 1.22 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు వస్తాయని అంచనా వేశారు. ఇందులో కొనుగోలు కేంద్రాలకు మొత్తం 5.63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉంటుందని, ఇందులో దొడ్డు రకం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు, సన్న రకం 1.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

424 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం సైతం ఆయా జిల్లాల అధికారులకు ఆదేశించింది. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ సంబంధిత శాఖలైన పౌర సరఫరాలు, సహకార, ఐకేపీ వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో కొనుగోళ్లపై త్వరలోనే సమావేశాలు పెట్టనున్నారు.

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కొనుగోలు చేపట్టాలని ఉన్నతాధికారులు సంబంధితశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు. దీంతో గతంలో మాదిరిగానే జిల్లాలో మొత్తం 424 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికను రూపొందించారు. ఇందులో పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో 397, ఐకేపీల ఆధ్వర్యంలో 27 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇందులోనే సన్నాలకు 64 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ఏ గ్రేడ్ రూ.2203, బీ గ్రేడ్ రూ.2183 క్వింటాల్ చొప్పున కొనుగోలు చేయనున్నారు. ఈ యాసంగి ధాన్యం కొనుగోళ్లకై 1.45 కోట్ల గన్నీ బ్యాగులు అవసరమని నిర్ణయించారు. ఇందులో ప్రస్తుతం 41.37 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయి. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 146 రైస్ మిల్లులకు కేటాయించగా ఇందులో 39 బాయిల్డ్ మిల్లులు, 107 రా మిల్లులకు తరలించనున్నారు. ట్రాన్స్‌పోర్ట్ కోసం 10 సెక్టార్లను విభజించారు.







బుధవారం నిర్వహించిన శాసనసభ బడ్జెట్ సమావేశాలకు హాజరైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



కామారెడ్డిలో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

కేసులను సత్వరమే పరిష్కరించాలి

- ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి కేసు వివరాలను సేకరించాలని పెండింగ్ కేసులను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. బుధవారం గాంధారి మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల నుంచి మర్యాదగా ప్రవర్తించి పోలీసులపై నమ్మకం కలిగేలా చూడాలని అన్నారు. అనంతరం పాత కేసులపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ విధుల పట్ల అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ సంతోష్, ఎస్ఐ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలి

బాన్సువాడ: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ రాజేష్‌చంద్ర అన్నారు. బుధవారం బాన్సువాడ డీఎస్పీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీకి డీఎస్పీ సత్యనారాయణ మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డీఎస్పీ కార్యాలయంలో డివిజన్ స్థాయిలోని పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పరిధిలోని కేసుల స్థితిగతులను, క్రైం వివరాలను సీసీ కెమెరాల పనితీరు దొంగతనాల కేసుల వివరాలు శాంతి భద్రతల పరిరక్షణపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలుగకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజేష్, బిచ్కుంద సీఐ నరేష్, ఆయా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



ఇసుక డంప్‌లపై పాల్తిన్ కవర్ కప్పిన అధికారులు

ఇసుక డంప్‌లను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిజాంసాగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. మండలంలోని మరిపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక దంపులను బుధవారం సీజ్ చేశారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికల్లో 'జోరుగా అక్రమంగా ఇసుక రవాణా' అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించి మరుపల్లి గ్రామంలో నిల్వ ఉన్న 16 ట్రాక్టర్ల ఇసుక దంపులను సీజ్ చేశారు. సోమవారం అర్ధరాత్రి మంజీరా ఉప నదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పోలీ సులు పట్టుకొని కేసు నమోదు చేశారు.

వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వైద్యఆరోగ్య శాఖ సైతం విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో వైద్య, పంచాయతీ, మున్సిపల్, గ్రామీణాభివృద్ధి తదితరశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని పీహెచ్‌సీ కేంద్రాలు, సబ్ సెంటర్లు, జనరల్ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ముఖ్యంగా ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిరంతర నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి సిబ్బందికి ఫైర్‌సేఫ్టీపై శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోనే కాకుండా బాన్సువాడలో సదరం క్యాంపు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఫరీదాబేగం, డీసీహెచ్ఎస్ విజయలక్ష్మీ, డీఆర్‌డీవో పీడీ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు కంటి పరీక్షలు

భిక్కనూరు: జిల్లాలోని ప్రతీ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్త్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ విద్యార్థికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం భిక్కనూరు మండలంలోని జంగపల్లి జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 77 మంది విద్యార్థినులకు రాష్ట్రీయ బాల స్వస్త్ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ ప్రభుత్వ గురుకులంలో రాష్ట్రీయ బాలస్వస్త్ కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 21 నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించాలి

భిక్కనూరు: ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా లబ్ధిదారులు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం భిక్కనూరు మండలంలోని ర్యాగట్లపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగిన వారిని గ్రామసభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, భిక్కనూరు మండలంలో 145 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయన్నారు. ఇల్లు మంజూరైనా లబ్ధిదారులు సొంత స్థలంలో నిర్మాణాన్ని నాణ్యతతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.

కామారెడ్డి ఆర్డీవోగా వీణ బాధ్యతల స్వీకరణ



కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డీవో వీణ

కామారెడ్డి టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి ఆర్డీవోగా వీణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. గతంలో ఇక్కడ పని చేసిన శ్రీనివాస్‌రెడ్డి పదవి విరమణ పొందగా ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టగా ప్రస్తుతం వీణ ఆర్డీవోగా విధులు నిర్వర్తించనున్నారు.

ముందుకు సాగని ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణాలు

- శంకుస్థాపనలు చేసి నెల గడిచినా ప్రారంభం కాని నిర్మాణం పనులు
- 40 రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేస్తామన్న అధికారులు
- గడువు దాటుతున్నా ప్రారంభం కాని పనులు



నాగిరెడ్డిపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌కు శంకుస్థాపన చేసిన అధికారులు (ఫైల్)

నాగిరెడ్డిపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ల నిర్మాణం పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతీ మండల కేంద్రంలో ఒక ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వం జిల్లాలో ప్రతీ మండల కేంద్రంలో ఒక ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాన్ని చేపట్టింది. ప్రభుత్వం నిర్ధారించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనా ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యే లబ్ధిదారులు తమ ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారులకు అనుకూలంగా ఉండటానికి ప్రభుత్వం ప్రతీ మండల కేంద్రంలో ఒక ఇందిరమ్మ మోడల్‌హౌస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో ప్రభుత్వ ఖాళీ స్థలంలో ఈ ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇళ్ల నిర్మాణాలకు గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులు, భూమి పూజలు, శంకుస్థాపనలు చేశారు. లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇంటి నమూనాను చూసి ఆయా మండలాల్లోని వివిధ గ్రామాలకు మంజూరు కానున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఈ ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనా ప్రకారం తమ తమ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాల్సి ఉంది. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆయా మండలాల మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో ప్రభుత్వ స్థలాల్లో ఈ ఇందిరమ్మ మోడల్ హౌస్‌ల నిర్మాణాలను చేపడుతున్నారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనా ప్రకారం ఆయా మండలాల్లో గృహ నిర్మాణ శాఖ అధికారుల సమక్షంలో ఆయా మండల స్థాయి అధికారులు మోడల్‌హౌస్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి మార్కింగ్ చేసి భూమి పూజలు, శంకుస్థాపనలు జరిపారు. ఈ ఇందిరమ్మ మోడల్ హౌస్‌ల నిర్మాణాలను 40 రోజుల వ్యవధిలోనే పూర్తి చేస్తామని సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులు తెలిపినా, జిల్లాలో పలుచోట్ల ఈ మోడల్ హౌస్‌ల నిర్మాణాలకు అధికారులు శంకుస్థాపనలు చేసి నెల రోజులు గడిచినా ఇంతవరకు నిర్మాణం పనులు మొదలు కాలేదు. జిల్లాలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ల నిర్మాణాలు వేగవంతంగా జరిపి త్వరగా పూర్తి చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులకు, ఆయా మండలాల అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి మండల స్థాయి అధికారులతో కలిసి హౌసింగ్ డీఈ సుభాష్ భూమి పూజ జరిపి నెల రోజులు గడిచినా నిర్మాణం పనులు ప్రారంభం కాలేదు. మోడల్ హౌస్ నిర్మాణం కోసం కేవలం పిల్లర్ల కోసం గుంతలు మాత్రమే తవ్వారు. ఇంకా నిర్మాణం పనులను మొదలు పెట్టలేదు.

ముందుకు రాని కాంట్రాక్టర్లు

ఇందిరమ్మ మోడల్ హౌస్‌లను నిర్మించేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ఐదు లక్షల రూపాయలతోనే ఈ ఇందిరమ్మ మోడల్ హౌస్‌లను నిర్మించాల్సి ఉన్నందున ఈ ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు సరిపోవన్న కారణంగా కాంట్రాక్టర్లు వీటిని నిర్మించేందుకు ముందుకు రావడం లేదు. వీటిని నిర్మిస్తే తమకు నష్టం వస్తుందన్న కారణంగా సంబంధిత కాంట్రాక్టర్లు ఇందిరమ్మ మోడల్ హౌస్‌ల నిర్మాణం జోలికి వెళ్లడం లేదని తెలుస్తోంది. దీంతో మండలాల్లోని వివిధ కాంట్రాక్టు పనులు చేసే నాయకుల చేత ఈ ఇందిరమ్మ మోడల్ హౌస్‌లను నిర్మించేందుకు మండల అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఏది ఏమైనా ఇందిరమ్మ మోడల్ హౌస్‌ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా, నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాల్సింది.

ఫర్టిలైజర్ దుకాణాలను ముట్టడించిన రైతులు

- భీమ్‌గల్ మండలం గోనుగోప్పులలో ఘటన
- వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు



ధర్నా చేస్తున్న రైతులు

భీమ్‌గల్‌రూరల్, మార్చి12 (ఆంధ్రజ్యోతి): సీడ్స్ వ్యాపారులు నాసిరకం విత్తనాలు అమ్మి నిండా ముం చారని రైతులు ఫర్టిలైజర్ దుకాణాలను ముట్టడించి, వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. మం డలంలోని గోనుగోప్పుల గ్రామంలోని వార్షిణి, శ్రీ రాజ రాజేశ్వరి ఫర్టిలైజర్ వ్యాపారుల దగ్గర రైతులు వరివిత్తనాలను కొనుగోలు చేసి వరినాట్లు వేశారు. నాట్లు వేసినప్పటి నుంచి ఎదుగుదల లేకపో వడంతో బుధవారం ధర్నా చేశారు. దాదాపు వంద మంది రైతులు బాధితు లున్నారన్నారు. ఇతర కంపెనీల విత్తనాలు వేసిన రైతుల పొలాలు కోత దశలో ఉన్నాయి. కానీ వీరు వేసిన పొలాలు ఇంక ఈనకుండా పచ్చగానే ఉన్నాయి. తమను ఆదుకోవాలని రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫర్టిలైజర్ దుకాణ యజమానులను వివరణ కోరగా వారు స్పందించ లేదు.

పసుపు పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన రైతులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త మహేందర్

కమ్మర్‌పల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర హింగోలికి చెందిన రైతులు, మహిళా పసుపు రైతులు బుధవారం మండల కేంద్రంలోని కొండాలక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాల యలం పసుపు పరిశోదన కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు శాస్త్రవేత్త డి.మహేందర్ పరిశోదనలు, పసుపు వంగడాల రకా లు ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు, పరిశోదన విధానం, యాంత్రికరణను వివరించారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని మనోహరాబాద్‌లో జేఎంకేపీఎం ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుఉత్పత్తి పసుపు రైతుల ఉత్పత్తిదారుల సంఘ పరిశ్రమను బుధవారం మహారాష్ట్ర లోని హింగోలి జిల్లా మహిళా రైతులు సందర్శించారు. పసుపు రైతుల ఉత్పతిదారుల పరిశ్రమ డైరెక్టర్ కె.తిరుపతిరెడ్డి మహిళా రైతులకు స్థానిక పరిస్థితులు వివరించారు. సూపర్‌వైజర్ రుత్వి క్, సభ్యులు కంఠం మల్లయ్య, మహరాష్ట్ర ఇంగోళి జిల్లాలోని పహిణి, గిరిగావ్, తూర్పు పింప్రిల్, ఫాంగు, రాంసిటీ ఉన్నారు.

జాన్కంపేట్ గ్రామానికి ఫ్రీజర్ వితరణ



డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను అందజేస్తున్న దృశ్యం

వేల్పూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జాన్కం పేట్‌లో జెమ్స్ గంగారెడ్డి గ్రామప్రజల సౌకర్యార్థం మృతదేహం భద్రపర్చే ఫ్రీజర్‌ను గ్రామాభివృద్ధి కమిటీకి వితరణ చేశారు. జెమ్స్ గంగారెడ్డి తన తండ్రి గాదేపల్లి మల్లేష్, తన మేనమామ పోచంపల్లి రాజన్న జ్ఞాపకార్థం డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను గ్రామానికి వితరణ చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యు లు, గ్రామప్రజలు దాత గంగారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దాత జెమ్స్ గంగారెడ్డి, బాల్కొండ నియోజకవర్గ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్, మాజీసర్పంచ్, ఎంపీ టీసీలు సౌడ రమేష్, సౌడ చందన్, సత్యంరెడ్డి పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఆర్మూర్‌టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిర్దా పల్లి గ్రామశివారులో పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్టు ఎస్ హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. బుధవారం పేకాట స్థావరం పై దాడి చేసి ఏడుగురిని పట్టుకొని వారి వద్ద నుంచి రూ. 23వేల480ల నగదుతో పాటు మూడుసెల్‌ఫోన్‌లు, మూడుబైక్‌ల ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఐదు షాప్‌ల దగ్ధం

- సుమారు రూ.24 లక్షల ఆస్తి నష్టం



మంటలను ఆర్పివేస్తున్న అగ్నిమాపక అధికారులు

ఆర్మూర్‌టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : పెర్కిట్ శివారులో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఐదు దుకాణాలు దగ్ధం కాగా సుమా రు రూ.24 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని బాధితులు తెలి పారు. షార్ట్‌సర్క్యూట్‌తో బుధవారం ఉదయం ఐదుదుకాణాలకు షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు అంటుకొని పొగలు రావడంతో రహ దారి వెంట వెళ్తున్న ప్రయాణికులు గమనించి అగ్నిమాపక అధి కారులకు సమాచారం అందించారు. ఆర్మూర్, బాల్కొండకు చెం దిన అగ్నిమాపక అధికారులు మంటలను ఆర్పివేశారు. ప్రభు త్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

కోటగిరి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో ఇంటి పన్ను లు వందశాతం వసూలు చేయాలని బోధన్ డీఎల్‌పీవో నాగరా జు సూచించారు. పొతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామ పం చాయతీని బుధవారం తనిఖీ చేశారు. పంచాయతీలో రికార్డుల ను పరిశీలించారు. అనంతరం శ్మశాన వాటికను పరిశీలించారు.

మద్నూర్ : మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని బోధన్ డీఎల్పీవో నాగరాజు సూచించారు. బాన్సువాడ డీఎల్పీ వోగా విధులు నిర్వహించి బోధన్‌కు బదిలీ కావడంతో ముం దుగా ఎంపీడీవోకు ఉమ్మడి మద్నూర్ మండల గ్రామ పంచా యతీ కార్యదర్శులు అధికారులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మద్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో మహి ళాదినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు.

'యూనివర్సిటీ పేరు మార్పు తగదు'

కామారెడ్డిటౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వ విద్యాలయం పేరును ఈశ్వరిబాయి యూనివర్సిటీగా మార్చాలనే ప్రక్రియను వెనక్కి తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీలనాగరాజు అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి నుంచి వచ్చిన ప్రతిపాదనలను వర్సిటి అధికారులు తిరస్కరించాలన్నారు.

అంగరంగ వైభవంగా గంగమ్మ ఉత్సవాలు

రామారెడ్డి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డిపేట్ గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ గుడి దగ్గర వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని గంగ మ్మ గుడి వద్ద గంగపుత్ర సంఘ సభ్యులు ఇంటింటికి మహిళలు బోనాలను ఊరేగించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బట్టు గణేష్, హనుమాన్లు, రమేష్, రాజు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాలను పరిశీలించిన ఎంపీడీవో

కమ్మర్‌పల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నభోజనాలను కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్ బుధవారం పరిశీలిం చారు. విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యత గల భోజనాలు అం దించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆయన వెంట పంచా యితి కార్యదర్శి శాంతి కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

జక్రాన్‌పల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొలిప్యాక్ లో బుధవారం రజకఐక్యసమితి ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐల మ్మ విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజ చేశారు. కార్యక్ర మంలో రజక ఐక్య సమితి నాయకులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్టీసీ డీఎం

మోర్తాడ్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో బుధవారం ఆర్మూర్ ఆర్టీసీ డీఎం రవికుమార్, తహసీల్దార్ చిలుకల కృష్ణ ప్రారంభించారు. ఎడ్డి రాజేశ్వర్‌రెడ్డి తండ్రి ఎడ్డి పెద్దరాజన్న జ్ఞాపకార్థం ఆర్టీసీ బస్టాండ్‌లో ఫీటర్‌వా టర్‌తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్సై విక్రం, కంట్రోలర్ జనార్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

- జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి



మాట్లాడుతున్న జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి

ఆర్మూర్‌రూరల్, మార్చి12(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో బుధవారం జరిగిన పసుపు రైతుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు సాగు విస్తరణ, మార్కెట్ సదుపాయాలు, ధర స్థిరీకరణకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో శాస్త్రవేత్తలు, స్పైసెస్ బోర్డు అధికారులు మాట్లాడుతూ పసుపు ఉత్పత్తి మెరుగుదలకు రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సుందరిషన్, ఫీల్డ్ ఆఫీసర్ రాజ్‌మాణిక్యం, శాస్త్రవేత్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కమ్మర్‌పల్లి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రంలోని గాంధీనగర్ వడ్డ రకాలనీలో పౌరసరఫరాలకు సంబంధించిన 24 క్వింటాల 90 కిలోల (పీడీఎస్) బియ్యంను, తరలించడానికి సిద్ధంగా ఉన్న వాహనాన్ని నిజామాబాద్ పోలీస్ టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. కడమంచి రవి అనే వ్యక్తి సుమారు లక్ష రూపాయల విలుగల పీడీఎస్ బియ్యంను వాహనంలో తర లించడానికి సిద్ధమయ్యారు. దీంతో దాడులు జరిపి వాహనంతో సహా బియ్యంను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలి పారు. కేసునమోదు చేసినట్లు కమ్మర్‌పల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి తెలిపారు.

ఉపగడ్డ పరిరక్షణపై దృష్టిసారించాలి

దోమకొండ,మార్చి 12(ఆంధ్రజ్యోతి): దోమకొండ మండల కేంద్రంలోని ఉపగడ్డ పరిరక్షణపై దృష్టిసారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం దోమకొండగడి కోట ముందు ఉన్న ఉపగడ్డను ఆయన పరిశీ లించారు. ఉపగడ్డ చారిత్రాత్మక వారసత్వ సంపదని పంచాయతీ ఇచ్చిన అను మతులను తక్షణమే అమలుచేయాలని మండల అధికారికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

రామారెడ్డి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీనివాస్, పీడీ చం ద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం అన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫుట్‌బాల్ క్రీడా కారులు అండర్ ఫ్రోటీన్ బాయ్స్ అండ్ బాలికల, బాలుర విభాగంలో ముగ్గురు సంజన, అక్షర, రణధీర్‌లను ఈనెల 14, 15, 16వ తేదీల్లో వనపర్తి జిల్లా కేంద్రంలో ఆటలు ఆడుతారాని ప్రధానోపాధ్యాయులు, పీడీలు పేర్కొన్నారు.

మోకన్‌పల్లిలో యువకుడి అదృశ్యం

నవీపేట,మార్చి11(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లికి చెందిన పుర్రె సా యికుమార్(27) అనే యువకుడు అదృశ్యమయ్యాడని ఎస్ఐ వినయ్ తెలిపారు. ఈ నెల 10న రాత్రి గ్రామంలో జరిగిన గారడి ఆట తిలకించడానికి వెళ్లి మధ్యలో ఒకసారి ఇంట్లోకి వచ్చి తిరిగి బయటకు వెళ్లాడని అన్నారు. తర్వాత ఇంటికి రాక పోవడంతో అతని గురించి వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని అన్నారు. బుధ వారం సాయి కుమార్ తల్లి రాజుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో జింక మృతి



మృతిచెందిన జింక

బోధన్‌రూరల్,మార్చి11(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్దుర్కి గ్రామ రాజన్న చౌరస్తాలో బుధవారం ఉదయం గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో జింక మృతి చెందింది. స్థానికులు, గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన జింకను చూసి ఘటన వివరాలను సేకరించారు. అనంతరం అటవీశాఖ అధికారులకు సమాచా రం అందించారు. మహారాష్ట్ర నుంచి వస్తున్న వాహనం రోడ్డు దాటుతున్న జింక ను ఢీకొనడంతో జింక తీవ్ర గాయాలపాలైంది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీ సు సిబ్బంది రాములు, అనిరుద్ జింకను నీరు తాగించారని, కొద్దిసేపటికే మృతి చెందిందని స్థానికులు పేర్కొన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధి కారులు జింకను పరిశీలించారు. జింక మృతిఘటన పట్ల విచారణ చేపట్టారు.

వర్గీకరణ తర్వాతే నియామకాలు చేపట్టాలి

ఎల్లారెడ్డి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ అమలు అయిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ తల్లి ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మా ర్పీఎస్ పక్షాన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మారావు, మండల అధ్యక్షుడు శివానందం, సంతోష్, కిష్టయ్య ప్రభాకర్ యాద య్య గంగారం ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వేల్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిరవధిక దీక్ష చేపట్టారు. అంతకు ముందు స్థానిక మాదిగ సంఘ భవనం నుంచి జగ్జీవన్‌రాం విగ్రహం మీదుగా అంబేద్కరచౌరస్తాకు మాదిగలు డప్పులతో ర్యాలీ నిర్వహించి నిరసన నిరవధిక దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాహుల్, బాస్కర్, సుమన్, వినోద్, బాబు, డి.సుమన్, సుజిత్, కేతన్, చందు, బర్ల గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం మూడోరోజు రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. ఈ సంద ర్భంగా ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ మై లారం బాలు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ విద్యార్థులు చేస్తున్న దీక్షను భగ్నం చేసి వారిని అరెస్టు చేయడం సరైన పద్ధతికాదని, తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రధా నకార్య దర్శి చేపూరి శ్యామ్, మండల అధ్యక్షుడు రాము, నాయకు లు ఇందరపు రాజు, సుద్దపల్లి మార్కు, గణేష్, సంతోష్ రాజలిం గం, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్, పాలెంలో సామాజిక తనిఖీ

మోర్తాడ్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలెం, మోర్తాడ్ గ్రామాల లో ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో బుధవారం సామాజిక తనిఖీలు నిర్వహించారు. మోర్తాడ్ సమావేశానికి ఎంపీడీవో తిరుమల, అధ్యక్షత వహించగా పాలెంలో ప్రత్యేక అధికారి ఎంపీడీవో సూపరిండెంట్ బ్రహ్మానందం అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సామాజిక ఆడిట్ సభ్యులు, ఉపాధి హామీ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మెట్‌లు తమ నివేదికలను వినిపించారు.

నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ అంశంపై హైలెవెల్ కమిటీ సమావేశం



మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్‌రూరల్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చాంబర్‌తో నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ అంశంపై హైలెవెల్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంషుగర్స్ ఫ్యాక్టరీ పునఃప్రారంభించడానికి తీసుకో వాల్సిన పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో ఎమ్మెల్యే సుద ర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్ రావు, షుగర్ కేన్ స్పెషల్ సెక్రెటరీ జయరంజన్, రఘునందన్ రావులతో ఫ్యాక్టరీ అధికారులు పాల్గొన్నారు.

'గ్రంథాలయాల సేవలు వినియోగించుకోవాలి'

ముప్కాల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ పాఠకులు గ్రంథా లయాన్ని వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి సూచించారు. బుధవారం బాల్కొండ మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠకులకు పుస్తకాలు, దినపత్రికలు అందుబాటులో ఉన్నాయా అని అడిగితెలుసు కున్నారు. పాఠకులకు ఇబ్బందికలుగకుండా అన్ని వసతులను సమకూ ర్చాలని గ్రంథాలయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి కాంగ్రెస్ నాయకులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెం కటేష్, సంజీవ్, షేక్‌వహబ్, యుసుఫ్, రాజేశ్వర్, శ్రీనివాస్, విక్కి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

- డీఈవో అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో అశోక్

నవీపేట, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతా నికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని డీఈవో అశోక్ కోరారు. బుధవారం నవీపేట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న కుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్ర మంలో ఎంఈవో అశోక్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు భూమయ్య, ప్రధాన కార్యదర్శి శివకుమార్, జేదీవ్య, తెడ్డు పోశెట్టి తదితరులున్నారు.

నవీపేట : మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన టెన్త్ విద్యార్థులకు బుధవారం జన వికాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష అట్టలు, పెన్నులను పంపిణీ చేశారు. నవీపేట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి హజరైన డీఈవో అశోక్ చేతుల మీదు గా మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 450మంది విద్యార్థులకు అట్టలు, పెన్నులను అందజేశారు.

బోధన్‌రూరల్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉత్తములుగా తీ ర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని బోధన్ మండల విద్యాశాఖ అధి కారి నాగయ్య అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లి ప్ర భుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల లో రికార్డులను, పరిసరాలను పరిశీలించారు.

నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోండి



బోధన్ ఏసీపీ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,మార్చి11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గ ల ఏసీపీ కార్యాలయం ఎదుట బుధవారం పలువురు ఆందోళన నిర్వ హించారు. పట్టణంలోని ధ్యాకం గల్లీకి చెందిన రజిత కుటుంబ సభ్యు లు ఆమె మృతికి కారణమైన వారిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకో వాలని ఏసీపీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏసీపీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్కింటి వారే రజితపై పెట్రోల్ పోసి నిప్పంటించారని ఆరోపించారు. పూర్తిస్థాయి విచారణ చేపడితే అసలు విషయాలు వెలుగులోకి వస్తా యన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నామని నిందితులు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాధిత కు టుంబ సభ్యులు, బంధువులు, కాలనీవాసులు ఉన్నారు.

క్లస్టర్ ఆసుపత్రులలో వసతులపై కేంద్రానికి నివేదిక



వివరాలు నమోదు చేస్తున్న డీసీహెచ్ఎస్

కోటగిరి, మార్చి11 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా క్లస్టర్ ఆసు పత్రుల్లో నెలకొన్న స మస్యలు, వసతులలే మీపై నివేదిక రూ పొందించి ఈ నెల 15 వ తేదీన కేంద్రానికి నివే దిక పంపనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్ ప్రసాద్ వెల్లడించారు. కోట గిరి మండల కేంద్రంలోని క్లస్టర్ ఆసుపత్రిని బుధవారం ఆయన సంద ర్శించారు. ఆసుపత్రిలో డెలవరీ కిట్లు, ఆపరేషన్ థియేటర్, జనరేటర్, బె డ్స్, మెడిసిన్, సిబ్బంది కొరతతో పాటు పలు అంశాలపై వివరాలు సేక రించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే బాల్కొండ, డిచ్‌పల్లి, ధర్పల్లి, వర్ని, మోర్తాడ్ క్లస్టర్ ఆసుపత్రుల్లో వివరాలు సేకరించామన్నారు. ఆయన వెం ట వైద్యాధికారి సుప్రియ ఉన్నారు.

సేవాలాల్ మహరాజ్ స్వాముల నృత్య ప్రదర్శన



నృత్యాలు చేస్తున్న దృశ్యం

మోస్రా, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): చందూర్ మండల కేంద్రంలో ని జామాబాద్-బాన్సువాడ ప్రధాన రహదారి చందూర్ గ్రామ ప్రధాన ద్వా రం వద్ద కారేగావ్ తండా సేవాలాల్ మహరాజ్ స్వాములు బంజారా సంప్రదాయ హోలీ సంబరాలు నిర్వహించారు. బంజారా నృత్యాలు చేసి అందరిని ఆకట్టుకున్నారు. కార్యక్రమాన్ని స్థానికులు ఆసక్తిగా వీక్షించా రు. కార్యక్రమంలో చందూర్ గ్రామ మాజీసర్పంచ్ సాయరెడ్డి, గ్రామస్థు లు పాల్గొన్నారు.

నవీపేట : మండల కేంద్రంలోని దర్యాపూర్ తండాలో బుధవారం గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్, రామారావు మ హరాజ్‌ల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెం డు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా చివరి రోజైనా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, చండీయాగం, విగ్రహాల ప్రతి ష్ఠాపన, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దఎత్తు న భక్తులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మహిళా సమాఖ్యకు ఉత్తమ పురస్కారం

ఆర్మూర్‌రూరల్, మార్చి12 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండల మహిళా సమాఖ్య జిల్లాస్థాయిలో ప్రథమ అవార్డు సాధించింది. స్త్రీనిధిలో రుణాల మంజూరు, రికవరీలో ప్రతిభ కనబర్చినందుకు గాను జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. ఆర్మూర్ మండల సమాఖ్యకు జిల్లాస్థాయిలో ప్రథమ అవార్డు రావడం ఇదీ ఏడవసారి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్స వంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో అడిషనల్ డీఆర్‌డీవో రవీం దర్, ఏపీఎం గంగారాం ఆర్మూర్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురా లు స్పందనకు అవార్డును అందజేశారు.

ముప్కాల్: జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో బుధవారం నిజామా బాద్ ఆడిటోరియంలో నిర్వహించి మహిళా దినోత్సవంలో భాగంగా ముప్కాల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు పి.జ్యోతికి ఉత్తమ మండల సమాఖ్య అవార్డును ప్రధానం చేసినట్లు ఏపీఎం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో సాయిగౌడ్, ఏపీడీ రవీందర్ చేతుల మీదుగా అధ్యక్షురాలు జ్యోతి, ఉత్తమ సీసీ అన్నపూర్ణ, వేంపల్లి క్లస్టర్ వీఏవో అరుణలను శాలువతో సత్కరించి అవార్డు ప్రధానం చేశారు.

గ్రూప్-2లో సత్తాచాటిన దోంచంద యువకుడు



ఎర్ర అఖిల్

ఏర్గట్ల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : నిజామబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని దోంచంద గ్రామానికి చెందిన ఎర్ర అఖిల్‌కు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-2 రాత పరీక్షలకు సంబంధించిన జనరల్ ర్యాంకింగ్‌లో 6వ ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. మంగళవారం విడుదల చేసిన లిస్టులో 430.807 మార్కు లు సాధించగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్మూర్‌రూరల్: ఇటీవల వెల్లడైన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో ఆర్మూ ర్ మండలం మగ్గిడి గ్రామానికి చెందిన దాస గంగాధర్ 392.619 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 102వ ర్యాంకు సాధించారు వ్యవ సాయ కుటుంబానికి చెందిన చిన్న గంగారాం, దాస రాజుబాయి దంపతుల కుమారుడు. గంగాధర్ పదవ తరగతి మగ్గిడి పాఠశాలలో, ఇంటర్ సోషల్ వెల్ఫేర్ బిక్కనూర్, డిగ్రీ, పీజీ ఆర్మూర్‌లోని నరేంద్ర కళాశాలలో చదివారు. గ్రూప్ -4లో ఎంపికై డీటీవో కార్యాలయంలో ఉద్యో గం సాధించారు. గ్రూప్-2లో బాసర జోన్‌లో 8వ ర్యాంకు సాధించారు.

నందిపేట హైస్కూల్‌కు ప్రింటర్ అందజేత

నందిపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం 1990-1991 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులుప్రింటర్, స్కానర్, జిరాక్స్ మిషన్‌లను అందజేశారు. రూ.18వేలు విలువ చేసే హెచ్‌పి ప్రింటర్, స్కానర్, జిరాక్స్ మిషన్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం మంజులకు అందజేశారు.

తల్వేద హైస్కూల్‌లో ఉచిత దంత వైద్యశిబిరం

నందిపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తల్వేద గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిజామాబాద్‌లోని డాక్టర్ శ్రీను నాయక్ డెంటల్ హస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలోని 226 మంది విద్యార్థులకు దంత వైద్యులు డాక్టర్ శ్రీను నాయక్ దంత పరీక్షలు నిర్వహించారు. చిన్న, చిన్న సమస్యలు ఉన్న 211 మంది విద్యార్థులకు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి మోహన్, ఉపాధ్యాయులు, ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన అవసరం

కోటగిరి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు సా మాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కోటగిరి ఎంఈవో శ్రీని వాస్ రావు పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద పాఠశాల లో బుధవారం సైన్స్ విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్ర దర్శించిన పలు ప్రదర్శనలను ఆయన పరిశీలించి విద్యార్థులను అభినం దించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం రవి, రవీందర్, పవ న్, సునీత తదితరులు పాల్గొన్నారు.

మెండోరలో మాజీసర్పంచ్‌ల ముందస్తు అరెస్టు



మెండోరలో మాజీసర్పంచ్‌లను అరెస్టు చేసిన పోలీసులు

మెండోర, మార్చి12(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా మాజీసర్పంచ్‌లు పెండింగ్ బిల్లులపై అసెంబ్లీ ముట్టడిస్తారనే అనుమానంతో మండల కేంద్రంలో వారిని ఎస్సై నారాయణ ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీసర్పంచ్‌లు మాట్లాడుతూ అక్రమ అరెస్టులకు భయపడేదిలేదని సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు విడుదల చేసే వరకు ఉద్యమిస్తూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సామ గంగారెడ్డి, మచ్చర్ల రాజా రెడ్డి, గోపిడి గంగారెడ్డి, మిస్బావోద్దిన్, తదితరులు ఉన్నారు.

'విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండాలి'

ఆర్మూర్‌టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ అధికారులు స్థానికం గా ఉంటూ 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని విద్యుత్ విని యోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక చైర్మన్ ఎరుకల నారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని జంబిహన్మాన్ ఆవరణలో విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ అధికారులు రామకృష్ణ, లకవత్ కిషన్, రాజాగౌడ్, రాజేశ్వర్, డీఈ రాజేశ్వర్‌రావు, ఏడీఈ కృష్ణ, ఏఈ మనిష, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో ఘనంగా కామదహనం

జక్రాన్‌పల్లి, మార్చి12(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం రాత్రి కామదహనం చేశారు. మండలంలోని జక్రాన్‌పల్లి, అర్గుల్, తదితర గ్రామాల్లో రాత్రి కామదహనం నిర్వహించారు. గురు వారం ఆయా గ్రామాల్లో ప్రజలు హోలీ పండగ జరుపుకోనున్నారు.

ప్రభుత్వ బడి పిలుస్తోంది!

● జిల్లాలో మెరుగు పడుతున్న వసతులు, బోధన ● ఆదరిస్తే పేద విద్యార్థులకు ఎంతో మేలు

మీ కోసం

రెంజల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యపు శిథిలాల కింద చిక్కుకున్న జిల్లాలోని సర్కారు బడులు నేడు పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తున్నాయి. ఉపాధ్యాయుల్లో మారిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు సమాజంలో వస్తున్న మార్పులతో సర్కార్ బడులు మళ్లీ విద్యా సుగంధాలను పంచేలా నిలుస్తున్నాయి. నిషాతులైన ఉపాధ్యాయులు, ఉచిత సదుపాయాలు, బోధనలో మార్పులకు చిహ్నంగా నిలుస్తున్న డిజిటల్ తరగతులు, క్రీడలు, ఆహ్లాదకరమైన వాతావరణంలో నేడు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలన్న దృక్పదంలోకి వచ్చాయి. ప్రభుత్వం కూడా ఒక్కో విద్యార్థిపై వేల రూపాయల మేర ఏటా వివిధ రూపాల్లో ఖర్చు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న వసతులపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

● బోధనలో నైపుణ్యమే

ప్రభుత్వ బడుల్లో గతంతో పోలిస్తే బోధనలో విద్యార్థుల నైపుణ్యాలు మెరుగుపడుతున్నాయి.గత నాలుగేళ్లుగా నిజామాబాద్ జిల్లా విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రైవేటుకు దీటుగా సాధిస్తున్న ఫలితాలను నిదర్శనంగా తీసుకోవచ్చు. వివిధ పాఠ్యాంశాలల్లో మంచి అవగాహన కలిగి బోధన నైపుణ్యాల్లో నిపుణులైన ఉపాధ్యాయులు ఉన్నారు. చదువుల సామర్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా కార్యక్రమాన్ని పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని చదువులో ముందుకు నడిపిస్తున్నారు.

● మౌలిక వసతులు భేష్

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఇబ్బంది పడకుండా పాలకులు, అధికారులు పలు రకాల వసతులను గతానికి భిన్నంగా కల్పిస్తున్నారు. తరగతి గదిలో రోజంతా కూర్చున్న విద్యార్థులకు ఇక్కట్లు పడకుండా ప్రైవేటును పోలిన రీతిలో నిలిచేలా డ్యూయల్ డెస్క్‌లను జిల్లాలోని అన్ని పాఠశాలలకు విద్యాశాఖ సరఫరా చేసింది. తాగునీటి వసతి, ఆటలాడే విశాలమైన క్రీడా మైదానాలు, ప్రభుత్వ పాఠశాలలో బాలల చెంత నిలుస్తున్నాయి. వసతులు, పాఠశాల నిర్వహణ, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, ఆటల పరిసరాల కోసం ప్రభుత్వం నిధులు ఏటా మంజూరు చేస్తుండడంతో వాటి వినియోగంపై నిర్లిప్తత లేకుండా పోతుంది.

● ఆంగ్ల మాధ్యమంలో చదువులు

జిల్లాలోని తల్లిదండ్రుల్లో కొన్నేళ్లుగా వస్తున్న మార్పులకు అనుగుణంగా జిల్లాలోని ప్రభుత్వ బడులు కూడా ఆంగ్ల మాధ్యమంలో తరగతులను నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమం ప్రయోజనంగా నిలిచినట్లు జిల్లా విద్యాశాఖ గణంకాలు చెబుతున్నాయి.

● సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం

సర్కారు బడుల్లో చదువుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థుల ఆకలి తీర్చేందుకు బడుల్లో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. పౌష్టికాహారంగా వారానికి మూడు కోడిగుడ్లు అందించడం, కూరల్లో గతేడాది నుంచి నాణ్యత మెరుగుపడింది. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు.

● ఉచిత పుస్తకాలు, దుస్తులు

ప్రభుత్వ బడిలో చదివే అన్ని తరగతుల విద్యార్థులకు విద్యాశాఖ ఉచితంగా పుస్తకాలను అందజేస్తుంది. బడుల ప్రారంభం నాటికి పుస్తకాలు చేరే సౌలభ్యం ఏర్పడింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సరిపడేలా పాఠ్యపుస్తకాలను పంపిణీ జరుగుతుంది. అలాగే ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు ఏటా రెండు జతల దుస్తులను ప్రభుత్వమే అందిస్తుంది.

● ఉపాధ్యాయుల కృషి మార్గదర్శకమే

పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవేశాల కోసం అంకిత భావాన్ని ప్రదర్శిస్తూ వినూత్న తరహాలో విద్యార్థుల ప్రవేశాల కోసం చేపడుతున్న చర్యలు మిగిలిన ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.



తల్వేద హైస్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లు, టాయిలెట్‌ల సముదాయం



నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు

కాంట్రాక్టర్లకు రాని బిల్లులు.. నిలిచిన పనులు

● రెండేళ్లుగా పూర్తికాని మరుగుదొడ్లు, టాయిలెట్‌ల సముదాయం ● ఇప్పటికీ ఇద్దరు కాంట్రాక్టర్ల మార్పిడి
● పొలం, చెరువు గట్టుకు వెళ్తున్న విద్యార్థులు ● తల్వేద ప్రభుత్వ హైస్కూల్‌లో టాయిలెట్‌కు తంటాలు

నందిపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): చేసిన పనులకు అధికారులు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు. బిల్లులు రాక కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే నిలిపేస్తున్నారు. దీంతో మరుగుదొడ్లు, టాయిలెట్‌లు లేకపోవడంతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ఇంటర్‌వెల్ సమయంలో విద్యార్థులు పొలం, చెరువు గట్లకు వెళ్తున్నారు. ఉపాధ్యాయులే స్వయంగా కాపలా కాస్తూ మూత్ర విసర్జన చేయిస్తున్నారు. పూర్తి మొత్తంలో విద్యార్థులు తరగతి గదిలోకి వచ్చేంత వరకు ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటున్నారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు పోకపోవడంతో ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని, పాత వాటిని తొలగించకుండా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే..

నందిపేట మండలం తల్వేద గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సౌకర్యార్థం మరుగు దొడ్లు, టాయిలెట్‌ల సముదాయం నిర్మాణం కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షలు నిధులు మంజూరయ్యాయి. బాలికలకు రూ.10 లక్షలు, బాలురకు రూ.10లక్షల చొప్పున సదరు కాంట్రాక్టర్ వేర్వేరుగా 20.02.2023న పనులు ప్రారంభించారు. రెండేళ్లు దాటినా ఇప్పటికి పనులు పూర్తి కాలేదు. చేసి న పనులకు బిల్లులు రాక మధ్యలోనే ఒక కాంట్రాక్టర్ తప్పుకున్నారు. మళ్లీ ఒక కొత్త కాంట్రాక్టర్ వచ్చి పనులు చేసినా అధికారులు బిల్లులు చెల్లిం చకపోవడంతో అతను సైతం పనులు అర్ధాంతరంగా నిలిపేశారు. దీంతో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శాపంగా మారింది. మల, మూత్ర విసర్జనకు పొలం, చెరువు గట్టుకు విద్యార్థులు వెళ్తున్నారు. ఆ సమయంలో ఉపాధ్యాయులు కాపలా కాయాల్సి వస్తోంది. పూర్తి మొత్తంలో విద్యార్థులు తరగతి గది చేరే వరకు ఉపాధ్యాయులు టెన్షన్‌తో ఉంటున్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టలేదని, పాత మరుగుదొడ్లను తొల గించకుండా కొత్తవి నిర్మిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కొత్త మరుగుదొడ్లు, టాయిలెట్ లు నిర్మాణం అయ్యేంత వరకు వాటిని విద్యార్థులు వాడుకునేవారని అంటున్నారు. ఆడ పిల్లలకు అదే పాఠశాలల పముదాయంలో పాత వాటిని ప్రత్యామ్నాయంగా చూపడంతో ఈ పరిస్థితి విషమంగా మారలేదని, వాటిని సైతం కూల్చివేస్తే వేరేలా ఉండేదని గ్రామస్థులు తెలిపారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి అసంపూర్తి గా ఉన్న మరుగుదొడ్లు, టాయిలెట్‌ల నిర్మాణం పూర్తి చేయించాలని, కాంట్రాక్టర్లకు అధికారులు బిల్లులు చెల్లించి విద్యార్థులకు శాప విముక్తి కలిగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



మూత్ర విసర్జనకు పొలం, చెరువు గట్టుకు వెళ్తున్న విద్యార్థులు



హోలీ పండుగకు మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా ఉన్న రంగులు



సహజమైన రంగు తయారీకి ఉపయోగించే గోగి పువ్వు వృక్షం

రసాయన రంగులు వద్దు.. సహజ రంగులే ముద్దు!

● రంగుల్లో లోపిస్తున్న సహజత్వం ● నాసిరకం రంగులు అత్యంత హానికరం

మద్నూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : హోలీ సందర్భంగా పలు చోట్ల సహజ సిద్ధమైన రంగులు మరికొన్ని చోట్ల రసాయనిక రంగుల అమ్మ కాలు జరుగుతున్నాయి. అన్ని వర్గాల ప్రజలు జరుపుకుని హోలీ పర్వ దినం ఏటేటా సహజత్వాన్ని కోల్పోతుంది. కొన్ని ఏండ్ల కిందటి వరకు సహజ సిద్ధమైన రంగులతో వేడుకలు జరుపుకునే వారు. మారుతున్న కాలంతో పాటు వేడుకల్లో మార్పులు చోటు చేసుకుని రసాయనిక రంగుల వినియోగం పెరిగిపోయింది. దీంతో జ్ఞానేంద్రియాలకు ప్రమాదాలు జరుగుతాయని వైద్యులు చెబుతు న్నారు.

● కనుమరుగవుతున్న సహజ రంగులు

గతంలో గ్రామ శివారులో లభించే మోదుగ పూలతో పండుగకు వారం రోజుల ముందు నుంచే వివిధ రంగులను తయారు చేసుకునే వారు. అడవి ప్రాంతాల్లోని మోదుగ చెట్ల నుంచి పూలను తీసుకువచ్చి వేడి నీటిలో ఉడకబెట్టి సహజ సిద్ధమైన రంగును తయారు చేసుకునే వారు. పసుపు, ఎరువు రంగులతో హోలీ రోజు ఒకరిపై ఒకరు చల్లుకుని ఆనందోత్సవాల మధ్య జరుపుకునే వారు ఒకప్పుడు సహజ సిద్ధమైన రంగులకే ప్రాధాన్యత నిచ్చే ప్రజలు క్రమేనా రెడీమేడ్ రంగుల వైపు దృష్టి సారించారు.

● రసాయనిక రంగుల జోరు

హోలీ పండుగ వేడుకలను జరుపుకోవడానికి యువత రసాయనిక రంగుల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా సహజ రంగులు కను మరుగై రసాయన రంగుల అమ్మకాలకు గిరాకీ పెరిగింది. రసాయనిక రంగుల వినియోగం వల్ల దుష్పరిణామాలు సంభవిస్తాయని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రంగుల వాడటం వల్ల పర్యావరణ హానితో పాటు శరీరంపై పడిన రంగులతో చర్మ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నాయని తెలిసినప్పటికీ అటు వైపే మొగ్గు చూపుతున్నారు.

● సహజ రంగులే ముద్దు

హానికరమైన రసాయన రంగులను హోలీ పండుగ వేడుకల్లో వినియోగించకుండా ప్రకృతి సిద్ధమైన సహజంగా లభించే రంగులతో జరుపుకోవాలని స్వచ్ఛంద సంస్థలు, పర్యా వరణ వేత్తలు, విద్యా సంస్థల ప్రతినిధులు సూచిస్తున్నారు. రసాయనిక రంగుల వాడకం వల్ల జ్ఞానేంద్రియాలు దెబ్బతినే ప్రమా దం ఉందని హెచ్చరిస్తు న్నారు. అందుకే సహజ సిద్ధమైన రం గులతో తయారైన వాటితోనే హో లీ సంబరాలు జరుపు కోవాలని సూచిస్తున్నారు.

కామ దహనానికి ఏర్పాట్లు



కామ దహనానికి పోగు చేసి సిద్ధంగా ఉంచిన వృథా వస్తువులు

మద్నూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : హోలీ పండుగను పురస్కరించుకుని ఉమ్మడి మద్నూర్ మండ లంలోని ఆయా గ్రామాలలో గ్రామస్తులు కామ దహనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం ఉమ్మడి మ ద్నూర్ మండలంలో కామ దహనం చేయనున్నట్లు గ్రామాల్లో దండోరా వేయించి ఏర్పాట్లు చేశారు. అన వాయితీగా హోలీ పండుగను పురస్కరించుకుని కామ దహనంలో పేడతో తయారైన పిడికలతో పాటు వృథాగా పారేసిన కట్టెలను కుప్పగా పోసి పౌర్ణమి రోజు అర్ధరాత్రి ఆ కుప్పకు మహిళలు పూజలు నిర్వహిం చిన అనంతరం దహనం చేస్తారు. కామ దహనంతో తమలో ఉన్న అహంకారం కాముని లాగా కాల్చి వేసి మానవ జన్మ స్థారకం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేస్తారు. కామ దహనమైన రెండవ రోజు రంగులు చల్లుకోవడం అనవాయితీగా వస్తుంది.

● హోలీ పండుగ ప్రత్యేకం కొబ్బరి పేర్లు

హోలీ పండుగలు ముఖ్యమైనవి కొబ్బరి పేర్లు, శక్కరి పేర్లు తమ ఆడ పడుచులకు హోలీ పండుగ నుం చి ఉగాది పండుగ వరకు కొబ్బరితో తయారు చేసిన పేర్లను శక్కరి పేర్లను అందజేస్తుంటారు. హోలీ పండుగ రోజు బోనాలకు ఈ పేర్లను వేసి వాటిని తమ పిల్లలకు వేస్తుంటారు. ఈ ఆచారం మహారాష్ట్ర సరిహద్దు మండలాలైన మద్నూర్, బిచ్కుంద, జుక్కల్ మండలాల్ల అధికంగా ఉంటుంది. తమ ఆడపడుచులకు నాగ పంచమి బట్టలు, రక్షా బంధన్‌కు కానుకలు ఇస్తున్న విధంగానే హోలీ పండుగకు కొబ్బరి పేర్లు, శక్కరి పేర్లు ఇచ్చి దీవెనలు తీసుకుంటారు.

పశువుల ఎరువుకు భలే డిమాండ్



పశువుల ఎరువును తరలిస్తున్న లారీ

పెద్దకొడప్‌గల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రైతన్నలు తమ వ్యవసాయ పొలాల్లో పంటలు పండించేందుకు, మంచి దిగుబడి రాబట్టేందుకు గాను ఎరువులను వినియోగిస్తుంటారు. గతంలో గ్రామాల్లో ఉన్న రైతన్నలు వ్యవసాయం చేసేందుకు, పాల కోసం పశువులను పెంచు కునేవారు. దీంతో పంట పొలాలు సాగు చేసే సమయంలో తమ పశువులకు సంబంధించిన పేడను ఎరువుగా మార్చుకుని పంట పొలాల్లో వినియోగించుకునే వారు. అయితే నేడు రైతన్నల దగ్గర పశువుల పెంపకం తగ్గిపోవడంతో పంటలను సాగు చేసే రైతన్నలు రసాయన ఎరువులను విని యోగిస్తున్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో దిగుబడులు బాగా వస్తాయన్న నమ్మకంతో ఆర్మూర్ ప్రాంతానికి చెందిన రైతులు జుక్కల్ నియోజకవర్గంలోని ఆయా మండలాలలోని గ్రామాల్లో పశువుల ఎరువులను ఖరీదు చేసుకుని తమ ప్రాంతా నికి తీసుకు వెళ్తున్నారు. ఒక లారీ ఎరువు రూ.20 వేల నుంచి రూ.35 వేల వరకు ఖర్చు చేసి పశువుల ఎరువును తీసుకెళ్త న్నారు.

పత్తా లేని ప్రత్యేక అధికారులు

● పేరుకుపోతున్న చెత్తాచెదారం ● దుర్వాసన వెదజల్లుతున్న వీధులు ● పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు

నసురుల్లాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రతీ గ్రామానికి వివిధ శాఖ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. అయితే వారు నియామకమైన నెలలు గడుస్తున్నా ఆ వైపు కనీసం ఒక్కసారి కూడా కన్నెత్తి చూడటం లేదు. దీంతో గ్రామాలు కంపు కొడుతున్నాయి. మురికి కాలువలు నిండాయని, వీధులు కంపు కొడుతున్నాయని చెప్పుకోవడానికి ఎవరూ కానరావడం లేదు. నసురుల్లాబాద్ మండలం సంగం, బొప్పాస్‌పల్లి, బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామాల్లో మురికి కాలువలు నిండి కంపుకొడుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు కన్నెత్తి చూడకుండా తమ గోడును వినిపించుకోవడం లేదని వాపోతున్నారు.

● వీధుల్లో అధ్వాన్నం..

వీధుల్లో మురుగు పేరుకుపోవడంతో రోగాలు పెరిగే అవకాశాలున్నాయి. అకాల వర్షాలు, ఈదురు గాలుల బీభత్సం వల్ల మురుగు కాలువలు నిండాయి. నసురుల్లాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు నామమాత్రపు విధులు నిర్వహిస్తున్నారని పలువురు చెబుతున్నారు. నిత్యం వీధులు శుభ్రం చేయాల్సిన వారే కనీసం వీధుల వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో రోడ్డుపై గడ్డి, పిచ్చి మొక్కలు మొలవడంతో దోమలకు అవాసాలుగా మారాయి. దీంతో రోడ్డుపై నడిచినా కూడా దుర్గంధం కొడుతోంది. గతంలో మురుగు కాలువలు నిండితే స్థానిక సర్పంచ్‌కు చెబితే సిబ్బందిని పంపించి శుభ్రం చేయించేవారు. కాని ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు.



అంకోల్ గ్రామ పంచాయతీ భవనం

● నిధుల కొరత ఓ వైపు

అయితే ప్రత్యేక అధికారుల పాలన నాటి నుంచి ఇప్పటి వరకు నిధుల విడుదల కాలేదని పలువురు పంచాయితీ కార్యదర్శులు చెబుతున్నారు. తమ సొంత డబ్బులతో పనులు చేయిస్తున్నామం టున్నారు. కనీసం సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వాలన్న సొంత డబ్బుల నుంచి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

● వీధులన్నీ శుభ్రం చేయించాలి

గ్రామంలో మురుగు కాలువలు నిండిపోయాయి. పంచాయితీ సిబ్బంది పట్టించుకుని శుభ్రం చేయించాలి. పలు చోట్ల గడ్డి మొలిచి అక్కడే మురుగు ఏర్పడి కంపుకోతుతోంది. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నాం.

- సాయి, నసురుల్లాబాద్

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

ముప్కాల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): అందాత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం కంటి పరీక్షలు నిర్వ హించి కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నట్లు ఎంఈవో బట్టు రాజేశ్వర్ తెలిపారు. బుధవారం ఆర్‌బీఎస్‌కె రాష్ట్రీయ బాల్ స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా బాల్కొండలోని మహత్మ జ్యోతి రావుపూలే విద్యార్థులకు నేత్ర నిపుణులు గురురాజ్ ఆధ్వర్యంలో పది రోజులుగా కంటి పరీక్షలు నిర్వహించారు. మండలంలో ఇప్పటి వరకు 68మంది విద్యార్థులకు కంటి చూపులో ఇబ్బందులు గుర్తించి కంటి అద్దాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ హెమా వతి, అప్తామాలజీస్ట్ గురురాజ్, ఆర్ బీఎస్‌కె మేడికల్ ఆఫీసర్ సూర్య నారాయణ, ఎఎన్ఎం స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు


మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకున్న భిక్కనూరు పోలీసులు

భిక్కనూరు, మార్చి 12: భిక్కనూరు మండల మాజీ సర్పంచ్‌లను చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు బుధవారం ఉదయం ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ స్పంచ్‌లు మాట్లాడుతూ తమకు రావాల్సిన బిల్లులను చెల్లించకుండా తమను నిర్బంధించడం ఏమిటని ప్రశ్నించారు. తమకు రావాల్సి బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన తమకు రావాల్సిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు తునికి వేణు, చిట్టి డి మధుమోహన్‌రెడ్డి, పోతిరెడ్డి, మంజులా మల్లారెడ్డి, మనోహర రమేష్‌రెడ్డి, లక్ష్మీరాజ లింగం, తదితరులు ఉన్నారు.

నిజాంసాగర్: అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా నిజాంసాగర్ ఉమ్మిడి మండలంలోని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు రమేష్‌గౌడ్‌ను బుధవారం అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా మాజీ గ్రామ సేవకులను కూడా అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు

మాచారెడ్డి: మండలంలోని తాజా మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి జరగానికి అహర్నిశలు కృషిచేస్తు ప్రభుత్వం చేపట్టిన పనులకు నిధులు ఖర్చు పెడితే బిల్లులు అందిస్తామని గత ప్రభుత్వం నమ్మబలికిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వ్యవసాయ అధికారుల సూచన మేరకే రైతులు పంటలు సాగు చేయాలి

● జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్

రామారెడ్డి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ అధికారుల సూచన మేరకే రైతులు పంటలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయంలో మంగళవారం ప్రసారమైనా రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ హాజరయ్యారు. అనంతరం రైతులతో మాట్లాడి కీలకదశలో ఉన్న వరి పొలాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు వివరించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకానాలను తనిఖీ చేసి నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మందులు అమ్మకుండా నాణ్యమైన విత్తనాలను, మందులను అమ్మాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఏడీఏ అధికారి రత్న, మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ, ఏఈవోలు రాకేష్, శ్రీనివాస్, నిఖిత, రాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రైతులనుద్దేశించి మాట్లాడుతున్న తిరుమల ప్రసాద్

మహిళా సాధికారతకు ప్రభుత్వం తోడ్పాటు

అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి


దోమకొండలో మహిళా శక్తి క్యాంటీన్‌లో మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

దోమకొండ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళా సాధికారత కోసం మహిళా సంఘాల సభ్యులను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌ల ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి చెందవచ్చునని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రారంభమైన మహిళా శక్తి క్యాంటిన్‌ను, ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు ఈ నెల 31వరకు తమ యొక్క ఫీజు ఆన్‌లైన్ నందు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


బుడిమిలో శ్రీ హరిహర దేవి ఆలయానికి భూమిపూజ చేస్తున్న పోచారం

ఆలయానికి భూమిపూజ చేసిన పోచారం

బాన్సువాడ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలం బుడిమి గ్రామ శివారు మంజీరా నది ఒడ్డున శ్రీ గురుమధనానందసరస్వతి పీఠాదీశ్వరులు, పరమహంస పరివ్రాజకాచార్య మాధవానంద సరస్వతీ స్వామి వారి పర్యవేక్షణలో నిర్మించనున్న శ్రీ హరిహర దేవి క్షేత్రం దేవాలయ నిర్మాణానికి బుధవారం ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి భూమి చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాధవానంద సరస్వతీ, స్వామీజీ బుడిమి గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న బాన్సువాడ మండల సమాఖ్య సభ్యులు

బాన్సువాడ మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

బాన్సువాడ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాన్సువాడ మండల నూతన అధ్యక్షురాలుగా ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శిగా తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మంజుల, కోశాధికారిగా బోర్లం గ్రామానికి చెందిన సావిత్రిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి బిచ్కుంద ఏపీఎం నాగరాజు, జనరల్ బాడీ సెలక్షన్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మ, సీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట: రాజంపేట మండల కేంద్రంలోని సమాఖ్య ఎన్నికల విధాన సమావేశం బుధవారం నిర్వహించినట్లు డీపీఎం రమేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాఖ్య జనరల్ బాడీ సమావేశంలో నూతన ఈసీ సభ్యులను, నూతన పాలనాధికారులను ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఎన్నికల స్పెషల్ అధికారి శ్రీనివాస్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీబీఓ ఆడిటర్ రాము, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్‌లో డీఎల్పీవోను సన్మానిస్తున్న అధికారులు

డీఎల్‌పీవోకు వీడ్కోలు సమావేశం

మద్నూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ డీఎల్‌పీవోగా విధులు నిర్వహించి ఇటీవల బోధన్ డీఎల్‌పీవోగా బదిలీపై వెళ్లిన నాగరాజుకు మద్నూర్ మండల అధికారులు సన్మానించారు. డీఎల్‌పీవోకు వీడ్కోలు సమావేశం బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాణి డీఎల్‌పీవో నాగరాజును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించి తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తమ విధులు సక్రమంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కోరారు. వీడ్కోలు సమావేశంలో మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ తహసీల్దార్ ముజీబ్, ఎంపీఓ వెంకట నరసయ్య, ఆర్ఐ శంకర్, ఏపీవో పద్మ, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

రామారెడ్డి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటర్మీడయట్ రెండో సంవత్సరం గణితం, బోటనీ, సివిక్స్ పరీక్షలు బుధవారం జరిగాయి. కామారెడ్డి జిల్లా కేంద్రానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేశారు. రెండో సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు 150 మంది విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు 148 మంది విద్యార్థులకు హాజరై పరీక్షలు రాసినట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రమేష్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని గత సంవత్సరం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ హాజరై తనిఖీ చేసిన విషయం తెలిసిందే. ఈ సారి కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, తహసీల్దార్ సుగుణ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేయలేరు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రామారెడ్డి ఏఎస్ఐ రవీందర్ నేతృత్వంలో పోలీసులు 144 సెక్షన్ పాటించి ఎలాంటి సంఘటన జరుగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. దీంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

కార్మిక నాయకులతో ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

● వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్

బాన్సువాడ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కార్మిక నాయకులతో ప్రభుత్వం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలోని నాయీ బ్రాహ్మణ ఫంక్షన్‌హాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా మహాసభలను ఏర్పాటు చేశారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా ఏఐటీయూసీ జెండాను రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షుడు దుబాస్ రాములు అధ్యక్షత సమావేశానికి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. ప్రవీణ్ కుమార్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అన్నారు. వెల్ఫేర్ బోర్డు ద్వారా పది లక్షలు మించి కడుతున్న భవన నిర్మాణాల నుంచి ఒక శాతం వసూళ్లు చేస్తూ దాదాపు వేలకోట్ల రూపాయలు జమ చేసుకొని వాటి ద్వారా వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరిన వారి సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. కానీ గత ప్రభుత్వం నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు.


బాన్సువాడ సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య

'విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి'

కామారెడ్డి టౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రోహిత్ డిమాండ్ చేశారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై సవతి తల్లిప్రేమ చూపిస్తుందని తెలిపారు. గత సంవత్సరం బడ్జెట్‌లో కేవలం 7శాతం నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్నరాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్‌లో 12 నుంచి 13 శాతం నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, ధనరాజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో రెండు రోజుల పాటు హోలీ

బాన్సువాడ టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణంలో రెండు రోజుల పాటు హోలీ సంబరాలు జరగనున్నాయి. ప్రతీ యేటా ముందుగా పాత బాన్సువాడలో, ఆ మరుసటి రోజున కొత్త బాన్సువాడలో హోలీ సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా హోలీ పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు సమాయత్తమవుతున్నారు.

ఇందిరకు మహిళా శిరోమణి అవార్డు ప్రదానం

బాన్సువాడ టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాన్సువాడ పట్టణానికి చెందిన ఇందిర అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మహిళా శిరోమణి 2025 అవార్డుకు ఎంపికైంది. బుధవారం హైదరాబాద్‌లోని శ్రీత్యాగరాయ గానసభ ప్రధానవేదిక , చిక్కడపల్లిలో జరిగిన వనితా నీకు వందనం సభలో ఆమెకు ఈ అవార్డును ప్రదానం చేశారు.

బీర్కూర్‌లో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

బీర్కూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇటీవల రాష్ట్రీయ బాలస్వస్త కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అయితే పాఠశాలలో 22 మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. ఇదిలా ఉండగా బుధవారం 22 మంది విద్యార్థులకు కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారిని గీత, ఏఎన్ఎం కవిత, ఫార్మాసిస్ట్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

చించోల్లి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

బీర్కూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చించోల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అలాగే విద్యార్థులు ఆట, పాటలతో అందరిని అలరించారు. విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు శంకర్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు దుర్గ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు సంతోష్, సవిత తదితరులు పాల్గొన్నారు.


సుల్తాన్‌నగర్‌లో భూమి పూజ చేస్తున్న ఏఎంసీ చైర్మన్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

నిజాంసాగర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. ఈ గ్రామంలో 82 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. బుధవారం పిట్లం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. పైలట్ ప్రాజెక్టు కింద మొదటి విడతగా 15 మందికి ఇళ్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కొలనుపాకలో ఎమ్మెల్యే తోట పూజలు


కొలనుపాకలో పూజ చేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట

మద్నూర్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : డోంగ్లి మండలం ఎన్‌బూర రాచన్న దేవాలయం నుంచి కొలనుపాక శ్రీ సోమేశ్వర ఆలయానికి జుక్కల్ నియోజకవర్గం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పాదయాత్రగా వెళ్లారు. వారితో పాటు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కలిసి కొద్ది దూరం పాదయాత్రలో పాల్గొని బుధవారం సోమేశ్వర ఆలయంలో రేణుకాచా రీలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పాదయాత్రలో బిచ్కుంద మఠాధిపతి సోమాయప్ప భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

రాజంపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని తలమడ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ తరపున పదో తరగతి విద్యార్థులకు కేరిర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి రమేష్‌రావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అన్వేష్‌రావు, ప్రసాద్‌పాటిల్, సురేష్, దినేష్, కోటేష్, తేజ, కోటేష్, కృష్ణకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భిక్షపతి, ఉపాధ్యాయులు భగత్, బాలు, ఆంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భయం వీడితేనే విజయం సాధ్యం

సదాశివనగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): భయం వీడితేనే ప్రతీ విద్యార్థి విజయం సాధిస్తాడని హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు అన్నారు. బుధవారం సదాశివనగర్ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ అధికారి దామోదర్‌రెడ్డి ఆర్థిక సహాయంతో పదో తరగతి విద్యార్థులు కెరియర్ గైడెన్స్- విజయ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించి పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను అందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు దయానంద్, జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి భయం వీడితేనే విజయం సాధిస్తారని అన్నారు. అనంతరం పదో తరగతి తర్వాత ఉన్న విద్యా, ఉద్యోగ అవకాశాల గురించి తెలిపే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి దామోదర్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి బసంత్‌రాజ్, కృష్ణకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నెమలి ప్రాథమిక పాఠశాలలో వైద్య పరీక్షలు


విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాల విద్యార్థినులు

నసురుల్లాబాద్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నెమలి ప్రాథమిక పాఠశాలలో బుధవారం నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి చందర్ మాట్లాడుతూ మెగా హెల్త్ క్యాంప్ ద్వారా బీఎస్సీ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుర్గాబాయ్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నర్మదా, బీఎస్సీ నర్సింగ్ కాలేజ్ హెచ్‌వోడీ శ్రీదేవి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు హన్మాండ్లు, కళాశాల అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

రామారెడ్డి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డిపేట్ గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను ఫారెస్టు అధికారులు పట్టుకున్నారు. రెడ్డిపేట్ గ్రామానికి చెందిన సంతోష్, లింబాద్రి, మద్దికుంట గ్రామానికి చెందిన లింగం, ఇసన్నపల్లి గ్రామానికి చెందిన నితిన్‌లను రామారెడ్డి ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ జయశ్రీ, మాచారెడ్డి రేంజ్ ఆఫీసర్ దివ్య పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే సెక్రెటరీ చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

బంగారం దొంగిలించిన మహిళ అరెస్టు

ఎల్లారెడ్డి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మహిళా మెడ నుంచి బంగారు గొలుసు, గుండ్లను దొంగలించిన మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం వారాంతపు సంతలో ఎల్లారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లికి చెందిన దుంపల కాశవ్వ వారాంతపు సంతకు వెళ్లిందని ఆమె మెడలో ఉన్న బంగారాన్ని చూసి మాయ మాటలు చెప్పి చర్చి కాంపౌండ్ వద్దకు తీసుకెళ్లి కంట్లో కారం పొడి చల్లి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు గుండ్లను అపహరించిందని ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా బుధవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఓ మహిళ అనుమానాస్పదంగా ఉందని సమాచారం మేరకు పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీకి చెందిన కర్రే బోయిన యేసవ్వ 34 నేరాన్ని ఒప్పుకుందని తెలిపారు. ఆమె వద్ద ఉన్న బంగారాన్ని కొంత నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఆయనతో పాటు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ ఉన్నారు.

భిక్కనూరులో ఏఆర్ కానిస్టేబుల్ దాడిలో తమ్ముడి భార్యకు గాయాలు

● కానిస్టేబుల్‌పై కేసు నమోదు

భిక్కనూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఆస్తి విషయంలో తమ్ముడిపై తమ్ముడి భార్య (మరదలు)పై ఏఆర్ కానిస్టేబుల్ తీవ్రంగా దాడి చేసి గాయపరిచిన సంఘటన భిక్కనూరు పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు గ్రామానికి చెందిన జేపీ సంతోష్‌గౌడ్ ఏఆర్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. కానిస్టేబుల్ సంతోష్‌గౌడ్‌కు అతడి తమ్ముడు వేణుతో గత కొంతకాలంగా ఆస్తి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం తమ్ముడు వేణుతో మద్యం మత్తులో గొడవపడి దాడి చేయగా అడ్డువచ్చిన అతడి భార్య(మరదలు)పై సైతం దాడి చేసి గాయపరిచాడని తెలిపారు. ఈ దాడిలో వేణుకు, అతడి భార్యకు గాయాలయ్యాని తెలిపారు. కాగా తనపైనే తమ్ముడు వేణు దాడి చేసి గాయపరిచాడని సంతోష్‌గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

రైతు కుంటుంబానికి బీమా చెక్కు అందజేత

లింగంపేట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొయ్యగుండు తండాకు చెందిన కేతావత్ కిషన్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో అతని కుటుంబానికి బుధవారం రూ. 1లక్ష చెక్కును జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జనరల్ మేనేజర్ లింబాద్రి అందజేశారు. రైతు లింగంపేట సొసైటీలో రుణం తీసుకోవడంతో అతని పేరుపై రూ.లక్ష బీమాను బ్యాంక్ చెల్లించడంతో అతని భార్యకు బీమా సొమ్మును అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ దేవేందర్‌రెడ్డి, సీఈవోలు పెంటయ్య, శ్రీను, మహిపాల్, డైరెక్టర్ పూల్‌సింగ్, రైతులు ఉన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

తాడ్వాయి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడ్వాయిలో విద్యార్థిని, విద్యార్థులకు అబ్దుల్ కలాం గారి విస్డం ఫర్ ఎక్సలెన్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ చిన్ననాటి నుంచే చదువు మీద ఆసక్తి చూపుతూ, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించాలని, మేధావుల మార్గంలో నడవాలని సూచించారు. పుస్తకాలు పంపిణీ చేసిన శ్యామ్ రావు, ఆకిటి రవీందర్, జూలూరు వేణుని విద్యార్థిని విద్యార్థులు, టీచర్స్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, టీచర్స్, మాజీ సర్పంచ్ బండారి సంజీవులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

రాజంపేట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యాలయంలో బుధవారం విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు మెడికల్ ఆఫీసర్ హరీష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో కంటి పరీక్షలు నిర్వహించామని కంటి చూపు మందగించిన విద్యార్థులకు అద్దాలు పంపిణీ చేసి జాగ్రత్తలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పల్‌వాయి పాఠశాలలో ట్విన్నింగ్ ప్రోగ్రాం

సదాశివనగర్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ విద్యార్థులు పీఎంశ్రీ ట్విన్నింగ్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం జడ్పీహెచ్ఎస్ ఉప్పల్‌వాయి పాఠశాలను సందర్శించినట్లు ప్రిన్సిపాల్ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్శనలో విద్యార్థులు గణిత ప్రయోగశాల, వివిధ రకాల కృత్యాధార బోధన పద్ధతుల గురించి, ఏటీఎల్ ల్యాబ్‌లో వివిధ రకాల నూతన ప్రయోగాలను, సైన్స్‌ల్యాబ్‌లో బ్లడ్ గ్రూప్ పరీక్షలు, స్కూల్ పరిసరాలు గోడలపై చిత్రాలు ఉపయుక్త సమాచారంను తెలుసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మారెడ్డి, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీనివాస్, స్వరూప, అనిత, మహేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	110	150	180
వెన్‌కాబ్(కిలో)	130	160	190

